ప్రజాశక్తి

శనివారం 15 జులై 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

ఆస్తులు పణంగా పెట్టా..

- ధనార్జన కోసం రాజకీయాల్లోకి రాలేదు..
- నా జీవితం ప్రజా సేవకే అంకితం..
- ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-కంభం రూరల్

తాను ధనార్జన కోసం రాజకీయాల్లోకి రాలేదని, ఆస్తులు పణంగా పెట్టి.. రాజకీయాల్లో ఉన్నానని గిద్దలూరు అన్నా వెంకట రాంబాబు అన్నారు. ఇటీవల కొందరు వైసిపి నాయకులు తనపై, తన కులంపై దూషణలు చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా కంభం అర్బన్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన జీవితం ప్రజా సేవకే అంకితమన్నారు. ఇందులో తన కుటుంబసభ్యుల ప్రోత్సాహం మరువలేనిదన్నారు. కొందరు బురద చల్లడం సరికాదని, ప్రజల ఆశీస్సులే తన బలం అని తెలిపారు. రెడ్డి కులానికి చెందిన వారిని తాను ఇబ్బంది పెట్టినట్లు గానీ, ద్రోహం చేసినట్లు గానీ ఒక్క రుజువు చూపాలని సవాల్ విసిరారు. తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని వ్యక్తిగతంగా దూషిస్తూ, అవమానిస్తున్న ముగ్గురు, నలుగురిని ఉద్దేశించి మాత్రమే బేస్తవారిపేటలో తాను మాట్లాడానని, దీనిని చిలువలు పలువలు చేసి దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో పార్టీలో కీలక బాధ్యతల్లో ఉన్నవారే కొందరు పార్టీకి నష్టం వాటిల్లే విధంగా వ్యవహరించడం, మాట్లాడటం సమంజసం కాదని చెప్పారు.

తన 15 ఏళ్ళ రాజకీయ జీవితంలో గెలుపోటములతో నిమిత్తం లేకుండా ప్రజలతో మమేకమయ్యానన్నారు. ప్రజలు కూడా అంతే ఆదరణ చూపుతున్నారన్నారు. 2019లో గిద్దలూరు ఎన్నికల ఫలితాలు తనకు, గిద్దలూరు నియోజకవర్గానికి, వైసిపికి సువర్ణాక్షర చరిత్రను లిఖించి పెట్టాయని, తన బాధ్యతను మరింత పెంచాయన్నారు. పార్టీ ▶ 2లో

ఆమంచి సోదరుల రాజకీయ వేరు కుంపట్లు

- తమ్ముడు వైసిపిలో.. అన్న జనసేనలో..
- నేడు జనసేనలో చేరనున్న ఆమంచి స్వాములు



ఆమంచి స్వాములు, కృష్ణమోహన్ (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిన్నమొన్నటి వరకు ఒకే మాట, ఒకే బాటగా రాజకీయ పయనం చేసిన ఆమంచి సోదరులు ఇక నుంచి వేర్వేరుగా రాజకీయ పయనం సాగించనున్నారు. ఆమంచి సోదరుల్లో ఒకరయిన ఆమంచి కృష్ణమోహన్ ప్రస్తుతం వైసిపిలో ఉండగా అన్న ఆమంచి స్వాములు జనసేన పార్టీలో చేరనున్న నేపథ్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విభిన్న రాజకీయ వాతావరణం నెలకొంటుందని భావిస్తున్నారు. చీరాల మాజీ శాసనసభ్యులు, పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జి అయిన ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు అయిన ఆమంచి శ్రీనివాసరావు(స్వాములు) శనివారం జనసేన పార్టీలో చేరనున్నారు. తమ్ముడు వైసిపిలో కీలకంగా ఉన్న నేపథ్యంలో అన్న జనసేనలో చేరడంతో వీరి కుటుంబాల మధ్య ఉన్న వైరం రాజకీయ వైరంగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కృష్ణమోహన్ రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాటి నుంచి అన్న స్వాములు అన్నింటా అండగా ఉన్నారు. చీరాల నుంచి రెండు పర్యాయాలు కృష్ణమోహన్ గెలుపులో స్వాములు కీలకంగా వ్యవహరించారు. ఆర్థికంగా కూడా తోడ్పాటునందించినట్లు చెబుతారు. గత ఏడాదిన్నర కాలంగా సోదరులిద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు తెలుస్తోంది. ఎల్లకాలం పల్లకి మోయడమేనా మనం పల్లకి ఎక్కేది ఉండదా? అని స్వాములు కుమారుడు రాజేంద్ర ప్రశ్నించి వేరు కుంపట్లు రాజేసినట్లు తెలుస్తోంది. అనంతర కాలంలో చోటుచేసుకున్న పలు పరిణామాల నేపథ్యంలో సోదరుల మధ్య విభేదాలు తలెత్తినట్లు చెబుతున్నారు. ఏడాదిన్నర క్రితం పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జిగా కాపు సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలన్న ప్రతిపాదన వచ్చిన సమయంలో స్వాములు మాజీ మంత్రి బాలినేని ద్వారా కొంత ప్రయత్నం చేశారు. అయితే అవేవీ ఫలించలేదు. వైసిపి అధినేత జగన్ పట్టుబట్టి మరీ ఆమంచి కృష్ణమోహన్‌ను పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జిగా పంపారు. దీంతో వైసిపిలో తనకు మనుగడ లేదని భావించిన ఆమంచి స్వాములు జనసేనలో చేరేందుకు సిద్ధమయ్యారు. గత నెలలోనే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను కలిసిన స్వాములు శనివారం భారీ ర్యాలీతో మంగళగిరికి వెళ్లి పవన్ సమక్షంలో జనసేన పార్టీలో చేరనున్నారు. ఇప్పటికే వైసిపి, జనసేనల మధ్య పలు అంశాల్లో వైరం నెలకొని భారీస్థాయిలో వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జి హోదాలో ఆమంచి కృష్ణమోహన్ జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై విమర్శలతో ఎదురుదాడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ తరపున స్వాములు కూడా వైసిపిపై, తన సోదరునిపై విమర్శల దాడి చేయక తప్పని పరిస్థితి ▶ 2లో

పేదోళ్ల కోసం పేదోళ్ల గుడిసెలు కూల్చొద్దు..

- సూర్యలంకలో గూడు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటాం...
- సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు, ఫౌండేషన్ సభ్యులు

ప్రజాశక్తి-బాపట్ల

సూర్యలంకలో పెద్దోళ్ల కోసం పేదోళ్ల పూరి గుడిసెలు కూల్చడం పట్ల సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సూర్యలంకలో ఇటీవల గుడిసెలు తొలగించిన నేపథ్యంలో బాధితులను గంగయ్య పరామర్శించారు. ప్రవాస భారతీయుల సహకారంతో నిర్వహిస్తున్న సహృదయ ఫౌండేషన్ ద్వారా నిత్యాసర వస్తువులు పంపిణీ కార్యక్రమంలో గంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఇక్కడే నివాసం ఏర్పాటు చేసుకొని తీరంలో చేపలు పట్టుకుంటూ.. కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న యానాదుల గుడిసెలను తొలగించడం అన్యాయమన్నారు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపకుండా కనీస సమాచారం లేకుండా రాత్రికి రాత్రే గుడిసెలు తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. పేదోళ్ళు నివసిస్తున్న స్థలాలను బలవంతంగా తొలగించి ఆ స్థలాల్లో రిసార్ట్స్ (వసతి గహాలు) నిర్మించుకొని వ్యాపారాలు చేసుకోవడానికి కొందరు పెద్దలు ఒక పథకం ప్రకారమే గుడిసెలు తొలగించారన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. సముద్ర తీర ప్రాంతంలో సిఆర్‌జెడ్ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూముల్లో అనుమతుల్లేని అనధికార వసతి గహాలు నిర్మించుకొని ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. రాజ్యాంగబద్ధంగా షెడ్యూలు తెగలకు అందాల్సిన ఫలాలను వారి దరిచేరనీయడం లేదన్నారు. నిర్వాసితులకు అండగా ఉంటామని గంగయ్య వారికి ధైర్యం చెప్పారు. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి.. పర్యాటక శాఖ అభివద్ధి పేరుతో నిరుపేదలైన గిరిజనులకు చెందిన ఇళ్లను కూల్చేసిన స్థానంలో ప్రస్తుతం నివాసం ఉన్న చోటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వెంటనే వారికి మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కష్ణమోహన్ మాట్లాడుతూ 18 మంది బాధ్యత కుటుంబాలకు సహదయ ఫౌండేషన్ ఆర్థిక సహకారం రూ.22 వేలతో బియ్యం, నిత్యావసరాలను సమకూర్చడం పట్ల సహదయ ఫౌండేషన్ కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కష్ణమోహన్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య, ఐద్వా బాపట్ల జిల్లా అధ్యక్షులు సుభాషిణి, సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, కెవిపిఎస్ నాయకులు శరత్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్య పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పోషకాహారం



కలెక్టర్ రంజిత్‌బాషా

- 1 నుంచి గర్భిణులకు, చిన్నారులకు అందించాలి
- కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

● లోకేష్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన



టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి ప్రకాశం జిల్లాలోకి శనివారం రానుంది. ఈ నేపథ్యంలో లోకేష్ పర్యటన ఏర్పాట్లను కందుకూరు, కొండపి నియోజకవర్గాలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి నేతలు దామచర్ల జనార్ధన్, గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి ఎమ్మెల్యే), ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం, ఉగ్ర నరసింహారెడ్డి, బిఎన్.విజయకుమార్, ఎరిక్షన్‌బాబు శుక్రవారం పరిశీలించారు.

- ప్రజాశక్తి, ఒంగోలు బ్యూరో

టిడిపి మేనిఫెస్టోతో ప్రజలకు మేలు: గొట్టిపాటి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం సంతమాగులూరు అడ్డ రోడ్డులోని ఎమ్మెల్యే అతిథి గృహంలో కొనిదెన, గంగపాలెం, మల్లాయపాలెం, కొప్పురపాలెం, ఉప్పుమాగులూరు, కోటవారిపాలెం, సోమవరపాడు గ్రామాల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ కుటుంబ సాధికారక సారథులు ఓటరు పేజీ నేస్తం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓట్లచేరికలు, తొలగింపులు డబుల్ ఎంట్రీలపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్రం విడిపోయిన అనంతరం లోటు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అభివృద్ధి పథంలో నిలిపి నవ్యాంధ్ర నిర్మాణం కోసం చంద్రబాబునాయుడు విశేషంగా కృషి చేశారన్నారు. 2019 ఎన్నికలలో ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనతో ప్రజలు విసిగిత్తిపోయారన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీల ఓట్లతో అధికారం చేపట్టిన వైసిపి నేడు వారిపై దాడులు చేస్తుందన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి వైసిపి నాయకులలో వణుకు మొదలైందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గొట్టిపాటి రవికుమార్


టిడిపిలో చేరుతున్న వైసిపి కార్యకర్తలు

చంద్రబాబుతోనే భవిష్యత్ :ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-పొన్నలూరు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీ, చంద్రబాబునాయుడేనని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో శుక్రవారం జరిగిన పార్టీలో చేరికల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు వైసీపీ అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలు భరించలేక టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే పేదల జీవితాలు బాగుపడతాయని భావించి, శాసనసభ్యులు డాక్టర్ స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు గ్రామానికి చెందిన అరుమూళ్ల రాజు, అరుమూళ్ల రాంబాబు, అరుమూళ్ల చినమాలకొండయ్య, కోటా రాంబాబు, కొంకుముసురు, తిరుపాలు, రావినూతల గోపి, మద్దాల మహేంద్ర, మద్దాల చినమాలకొండయ్య, మద్దాల గోపి, మద్దాల నాగయ్య, మద్దాల సుధీర్, సూరిపోగు సురేష్ తెలిపారు. అనంతరం స్వామి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, ఉపాధ్యక్షులు తానికొండ మహేంద్ర, దాసరి క్రిష్ణారావు, మన్నెం వెంకటేశ్వర్లు, ఉన్నం శ్రీను, మండవ మురళీ, పలు గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం సమస్యల పరిష్కారానికి దోహదపడుతోందని మార్కాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపాలిటీలోని 14వ సచివాలయం పరిధిలోని పాండురంగ ఆలయం వద్ద జగనన్న సురక్ష పథకం కార్యక్రమం సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇస్మాయిల్ మాట్లాడుతూ సురక్ష పథకం ద్వారా ఎన్నో మాసాలుగా పెండింగ్‌లో ఉన్న పలు ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత సర్టిఫికెట్లు జారీ సులువుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ పట్టణ కన్వీనర్ పత్తి రవిచంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారు శ్రీనివాసరెడ్డి, సెరికల్చర్ ఎడి నారాయణరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు, వైసిపి నాయకులు కాళ్ళ ఆదినారాయణ, అధికారులు మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం

ఆటో కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటిసియు జిల్లా కార్యదర్శి షేక్ ఖాశిం డిమాండ్ చేశారు. మార్కాపురం పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏలూరి వెంకటరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఖాశిం మాట్లాడారు. కార్మికుల సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు గాయం కాశిరెడ్డి, షేక్ జిజిరిపీరా, ఏడుకొండలు, ఎం జానీబాబు, సిపిఐ నాయకులు దుప్పట్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ లబ్ధి పొందాలన్నదే లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనేదే జగనన్న సురక్షా కార్యక్రమం ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం పొదిలి మండలంలోని తలమళ్ల గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి పాల్గొని లబ్ధిదారులకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం కింద వాలంటీర్లు, గృహసారథులు మరియు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటిని సందర్శించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందేలా చేస్తున్న ఈ జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల్లో జగనన్నపై నమ్మకం ఏర్పడిందన్నారు. పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం తమదని అన్నారు. ఈ సందర్భంగా పలువురికి రకాల ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల వెంకట లక్ష్మమ్మ, ఎంపిడిఓ శ్రీకృష్ణ, తహశీల్దారు అశోక్‌రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కెవి రమణారెడ్డి, జిల్లా ఆహార సలహా సంఘం సభ్యులు కొండ్రగుంట సుబ్బారావు, గొలమారి రమణారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం అక్కచెరువు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేరెడ్డి లక్ష్మీదేవి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌తో ఉపాధి

ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రపంచం అంతటా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు కొదవ లేదని, ఉన్నతమైన కొలువు దక్కాలంటే మాత్రం స్కిల్ డెవలప్‌మెంట్ తప్పని సరి అని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి చెప్పారు. స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు 'కమ్యూనికేషన్ స్కిల్స్'పై శిక్షణా తరగతులు శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదన్నారు. దీని ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కందుల రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు మంత్రునాయక్, బాలచంద్రనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమంచి సోదరుల రాజకీయ వేరు కుంపట్లు..

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుంది. ఇందువల్ల రానున్న కాలంలో ఉమ్మడి ప్రకాశం రాజకీయాలు వాడివేడిగా ఉంటాయని భావిస్తున్నారు.

జనసేన పార్టీలో చేరుతున్న ఆమంచి స్వాములు గిద్దలూరు, దర్శి లేదా చీరాల అసెంబ్లీల్లో పోటీకి సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేనలు ఉమ్మడి అవగాహనతో పోటీ చేస్తాయని తెలుస్తోంది. ఇందులో భాగంగా దరిశి స్థానాన్ని జనసేనకు ఇచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. అలయెన్సులో భాగంగా తమకు బలమైన అభ్యర్థి ఉన్న చోట పోటీకి జనసేన అధినేత సిద్ధపడతారని, అందువల్ల చీరాల అడిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆమంచి స్వాములు మాత్రం జిల్లా కాపునాడు నేతగా గిద్దలూరు ప్రాంతంలో పరిచయాలు ఉన్నందున ఆ స్థానాన్ని ఆశిస్తున్నట్లు చెబుతున్నారు.

ఆమంచి స్వాములు జనసేన పార్టీలో చేరి సీరియస్‌గా రాజకీయం చేయడం, వైసిపి నేతలపై మాటల దాడి చేయడం ఒకింత కష్టంగానే ఉంటుందని భావిస్తున్నారు. చీరాల రాజకీయాల్లో రెండు దశాబ్దాలుగా కీలకపాత్ర పోషించిన స్వాములుపై చాలా పోలీసు కేసులు ఉన్నాయి. అందులో కొన్ని కేసులు విచారణ దశలో, కొన్ని ఫిర్యాదుల రూపంలో పోలీస్‌స్టేషన్‌లలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి నేపథ్యంలో తమకు ప్రత్యర్థులుగా ఉన్నవారికి సంబంధించిన పాత ఫిర్యాదులను పోలీసుల ద్వారా తిరగదోడే ప్రయత్నాలు చేయడం అధికార పార్టీలకు అనవాయితీగా వస్తోంది. అందువల్ల స్వాములుపై ఉన్న పెండింగ్ పోలీసు కేసులను బయటకు తీసే అవకాశాలు మెండుగా ఉంటాయి. వీటన్నింటినీ తట్టుకొని స్వాములు జనసేనలో రాజకీయాలు చేయాల్సి ఉంది.

ఆస్తులు పణంగా పెట్టా..

(మొదటిపేజీ తరువాయి)

అధినేత జగనన్న, పార్టీ గుర్తే మన బలమన్నారు. ఈ విషయం నాయకులుగా మనందరం గుర్తించాలన్నారు. ఈ నాలుగేళ్లూ తాను ఎంతటి క్షోభకు గురయ్యానో, ఎంతటి మానసిక సంఘర్షణకు గురయ్యానో తనకు మాత్రమే తెలుసని ఆవేదన వ్యక్తం చేశారు. తన 15 ఏళ్ళ రాజకీయ చరిత్రలో తన ఆస్తులు కరిగించుకున్నానే గానీ.. కూడబెట్టలేదని, ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే అన్నారు.

రోడ్లపై గేదెలు కట్టేయొద్దు

ప్రజాశక్తి-పర్చూరు: ఇటీవల కాలంలో రాత్రి సమయాల్లో గేదెలు అడ్డు రావటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనివల్ల గేదెలు చనిపోతున్నాయి. ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. పర్చూరు ఎస్ఐ చెంచు ప్రసాద్ పర్చూరు మండలంలోని ఉప్పుటూరు గ్రామస్తులతో అవగాహన నిర్వహించారు. గేదెల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అంటించారు. రోడ్లపై గేదెలను కట్టి వేయవద్దని యజమానులకు సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న రైతులు

మిరప రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-పెద్దారవీడు: మండలంలోని బోడిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఎఫర్ట్ సంస్థ వారి ఆధ్వర్యంలో మిరప పంటలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సర్వేశ్వర్‌రెడ్డి మరియు రిసోర్స్ పర్సన్ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ మిరప నారు దశ నుంచి తీసుకోవాలసిన జాగ్రత్తలను వివరించారు. అలాగే బయోకల్చర్ ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, ఎఫర్ట్ జిల్లా కోఆర్డినేటర్ జిగిషా, శివ తదితరులు పాల్గొన్నారు.

మార్టూరులో కార్డన్ సెర్చ్



మార్టూరులోని అమరావతి టెక్స్‌టైల్స్ ప్రై.లిమిటెడ్

అమరావతి స్పిన్నింగ్ మిల్లు క్వార్టర్స్‌లో పోలీసుల జల్లెడ ● పాల్గొన్న ఆరుగురు ఎస్ఐలు, 150 మంది కానిస్టేబుళ్లు ● భయాందోళనకు గురైన క్వార్టర్స్‌లోని సిబ్బంది

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కాకులు దూరని కారడవి, చీమలు దురని చిట్టడవి.. లాంటి ఓ స్పిన్నింగ్ మిల్లు.. ఏ పోలీస్ అధికారీ లోపలకు ప్రవేశించడానికి సాహసించని దుర్భేధ్యమైన ఫ్యాక్టరీ బాపట్ల జిల్లా మార్టూరు పట్టణానికి కూతవేటు దూరంలో పేరుగాంచిన అమరావతి స్పిన్నింగ్ మిల్లు.. ఎన్నో రాష్ట్రాల కార్మికులు జీవనోపాధి కోసం కుటుంబాలతో సహా ఉపాధి పొందే పరిశ్రమలో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా కలకలం మొదలైంది. ఆరుగురు ఎస్ఐలు నలుగురు ఏఎస్ఐలు, 150 మంది పోలీసులతో ఒక్కసారిగా అమరావతి స్పిన్నింగ్ మిల్లు సిబ్బంది నివసించే క్వార్టర్స్‌లో పోలీసులు చుట్టుముట్టి సోదాలు నిర్వహించడంతో అక్కడ నివసిస్తున్న అనేక కుటుంబాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. బాపట్ల డిఎస్పీ తుంబళం వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. గత కొద్దిరోజుల కిందట అమరావతి స్పిన్నింగ్ మిల్లు ఆవరణలో కొంతమంది వ్యక్తులు గంజాయి విక్రయాలు జరుపుతున్నారనే



పోలీసు పరేడ్



క్వార్టర్స్‌లో ఉన్నవారితో మాట్లాడుతున్న పోలీసులు

సమాచారం అందుకున్న మార్టూరు సీఐ షేక్ థెరిస్సా ఫిరోజ్, ఎస్ఐ కోడూరి కమలాకర్ తమ సిబ్బందితో మెరుపు దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను, 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని మరో 8 మందిని నిందితులుగా గుర్తించి వారిపై కేసు నమోదు చేసిన ఘటన పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో మార్టూరు ప్రాంతంలోని అమరావతి టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆవరణలో సిబ్బంది కోసం కేటాయించిన క్వార్టర్స్ కేంద్రంగా జరుగుతున్న గంజాయి విక్రయాలను అదుపులోకి తీసుకురావడానికి బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోమని ఆదేశించడంతో రంగంలోకి దిగిన బాపట్ల డిఎస్పీ టి వెంకటేశ్వర్లు మార్టూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఫిరోజ్ నేతృత్వంలో మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, సంతమాగులూరు, జె పంగులూరు, కొరిశపాడు ఎస్ఐలు కోడూరి కమలాకర్, కట్ట అనూక్, ఎన్ చెంచుప్రసాద్, డి శివకుమార్, టి తిరుపతిరావు, జి వెంకటేశ్వర చౌదరి ఆధ్వర్యంలో బాపట్ల, అద్దంకి, సంతమాగులూరు, ఇంకొల్లు, మార్టూరు సర్కిల్ పరిధిలోని 150 మంది పోలీస్ సిబ్బందితో శుక్రవారం వేకువజాము నుంచి ఉదయం వరకు అమరావతి మిల్లు ఆవరణలో సిబ్బంది నివసించే ఇంటింటికీ తిరిగి తనిఖీలు చేసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాగా ఒక్కసారిగా ఇంతమంది పోలీసులు రావడంతో స్పిన్నింగ్ మిల్లు కార్టర్స్‌లోని సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా బాపట్ల డిఎస్పీ తుంబళం వెంకటేశ్వర్లు చట్టవ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనే వారిపై చట్టపరంగా తీసుకునే చర్యల గురించి మిల్లు కార్మికులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడాతూ.. గంజాయి విక్రయాలకు పాల్పడిన, వినియోగించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. గంజాయి సంబంధిత కేసులలో పట్టుబడిన వారిపై రౌడీ షీట్స్ తెరుస్తామని, అప్పటికి కూడా వారిలో మార్పు రాకపోతే పిడి యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానీ, ఎస్ఈబి టోల్ ఫ్రీ నంబర్ 14500, డయల్ 100, బాపట్ల జిల్లా ఎస్పీ హెల్ప్‌లైన్ నంబర్ 8333813228కు కాల్ చేసి సమాచారం అందించాలని డిఎస్పీ కోరారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-పంగులూరు



గుడిపాటి ప్రమీల (ఫైల్)

ఉపాధి పని చేస్తూ, గుండెపోటుతో అకస్మాత్తుగా సొమ్మసిల్లి పడిపోయి మార్గమధ్యంలో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని జనకవరం గ్రామంలో జరిగింది. అందిన వివరాల ప్రకారం.. మండలంలోని జనకవరం గ్రామానికి చెందిన గుడిపాటి ప్రమీల(47) మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీగా పనిచేస్తోంది. ఈ నెల 13వ తేదీ గురువారం ఎప్పటిలాగే గ్రామానికి చెందిన పంట కాలువ పూడికతీత పనికి, మిగతా ఉపాధి కూలీలతో కలిసివెళ్లి పని చేస్తోంది. ఈ సమయంలో ఆమెకు గుండెపోటు రావడంతో అకస్మాత్తుగా సొమ్మసిల్లి పని ప్రదేశంలోనే పడిపోయింది. పడిపోయిన ప్రమీలను అద్దంకి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు ఉపాధి కూలీలు, గ్రామ సర్పంచి వీరమ్మ తెలిపారు. మృతురాలు ప్రమీల సుమారు పదేళ్లకు పైగా ఉపాధి కూలీగా పనిచేస్తోంది. మరణించిన ప్రమీలకు భర్త వీరస్వామి, ఇద్దరు కుమారులు ఉన్నారు.



మృతి చెందిన అనిల్

చెరువులో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం చిననందిపాడులో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పొన్నలూరి అనిల్(29) చేపలు పట్టేందుకు చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహం చెరువులో తేలుతుండటంతో సమాచారం అందుకున్న బంధువులు చెరువు వద్దకు చేరుకున్నారు. అప్పటికే అనిల్ మృతి చెందటంతో బంధువులు బోరున విలపించారు.

పాఠశాల ప్రహరీ కూలి విద్యార్థికి గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

పాఠశాల ప్రహరీ కూలడంతో విద్యార్థికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని బసవన్నపాలెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇక్కడి ఎయిడెడ్ పాఠశాలలో సుమారు 35 మంది విద్యార్థులు చదువును అభ్యసిస్తున్నారు. మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులు పాఠశాల ఆవరణంలో ఆరుబయట ఆడుకుంటున్నారు. కొంతమంది విద్యార్థులు పాఠశాల ఆవరణలోని ప్రహరీ పక్కన ఉన్న జామ చెట్టు ఎక్కి కాయలు కోసే క్రమంలో మూడో తరగతి చదువుతున్న రెబ్బవరపు అజయ్ గోడ కూలిపోవడంతో భయపడి ఆందోళనతో జామ చెట్టుపై నుంచి ఒక్కసారిగా దూకడంతో గాయాలయ్యాయి. ఉపాధ్యాయుడు సుదీర్ కుమార్ విద్యార్థిని గమనించి ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

ఎంపిడిఒపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-దరిశి

గత కొన్నిరోజులుగా అధికారులను ప్రజా ప్రతినిధులను ఇబ్బందులు పెడుతున్న తాళ్లూరు మండల ఎంపిడిఒ వి శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవాలని తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని లేదా బదిలీ చేయాలని వారు కోరారు. సర్పంచులు వలి, చార్లెస్ సర్జన్, నాయకులు నాగార్జునరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, యలమందారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.



సిద్దవరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న జడ్‌పిటిసి ఏడుకొండలు

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం: జడ్‌పిటిసి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నూతన పథకం జగనన్న సురక్షతో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతవరం, చింతకుంట గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి, ఎంపిపిలు మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశంతో వారికి మెరుగైన సేవలు తక్షణమే అందించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 11 రకాల పౌర సేవలు లబ్ధిదారులు ఎలాంటి రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకున్న వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డిఆర్ఎల్‌వి ప్రసాద్, ఎంపిడిఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, సర్పంచులు మరియమ్మ, ఉండెల ప్రసాద్, ఎంపీటీసీ మీరావలి, వైకాపా మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎస్ పెద్దవెంకటరెడ్డి, ఇఒఆర్‌డి రావూరి జనార్దన్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చిరుగురి కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

దరిశి: జగనన్న సురక్ష పథకాలు ప్రజలు ఉపయోగించుకోవాలని ఇఒఆర్‌డి గుత్తా శోభన్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని దేవవరం, తూర్పుచౌటపాలెం, దరిశి-4 సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు అధికారులు ధృవీకరణపత్రాలు అందించారు. ఈ కార్యక్రమాలలో డిటిలు రవిశంకర్, దేవప్రసాద్, రామారావు, మహేష్, సర్పంచ్ నాగేశ్వరరావు, విఆర్‌ఒ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు శ్రీవల్లి, డిజిటల్ అసిస్టెంట్ సునీత, మహిళా పోలీసు అనిత, లబ్ధిదారులు పాల్గొన్నారు. అదేవిధంగా తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ప్రసాదరావు, డిటి ఇమ్మానియేలు, ఇఒఆర్‌టి రాజు, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని బోయదగుంపుల సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పలురకాల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డ్వామా పిడి కె శీనారెడ్డి, తహశీల్దార్ వెంకట కృష్ణారెడ్డి, ఎంపిడిఓ నాసర్‌రెడ్డి, సర్పంచ్ బలుసుపాటి లుదియా నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, ఎంపిటిసి ఏరువ వెంకటనారాయణరెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాఘవరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-పొదిలి




నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మండలంలోని కంభాలపాడు గ్రామానికి చెందిన వైసిపి యువ కార్యకర్త నాగిరెడ్డి రాఘవరెడ్డికి పలువురు ఘనంగా నివాళు లర్పించారు. గురువారం రాత్రి చీమకుర్తి బైపాస్‌లో మోటార్ సైకిలిస్టును తప్పించబోయి సుబాబుల్ ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన సంఘటనలో రాఘవరెడ్డి మృతి చెందాడు. ఒంగోలులో పంచనామా అనంతరం మృతదేహాన్ని కంభాలపాడు తీసుకొచ్చి సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి రాఘవరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ ఒక మంచి యువ కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు కంభం మాజీ ఏఎంసీ చైర్మన్ వై వెంకటేశ్వరరావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మాదాలవారిపాలెం సహకార సంఘం అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, బెల్లంకొండ విద్యా సంస్థల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, మండల వైసీపీ కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, పొదిలి ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఆవులూరి కోటేశ్వరరావు, కొనకనమెట్ల మండల వైసిపి నాయకులు ఉడుముల గురవారెడ్డి, పొదిలి నగర పంచాయతీ బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాసులు, మల్లాపురం చిన్న నరసింహులు, సీసీకేఆర్ శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పెమ్మని బాల వెంకటేశ్వర్లు, టిడిపి మాజీ వార్డు సభ్యులు ఎస్‌కె షాహిద్, బిజెపి నాయకులు యర్రారెడ్డి, ఉపాధ్యాయులు మందలపు విజయకుమార్‌రెడ్డి, బాదం రవి, సుబ్బారెడ్డి, గ్రామ వైసిపి నాయకులు నాగిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అంబటి సీతారామిరెడ్డి, అంబటి ఓబులు, పొదిలి మండల యువజన సంఘం నాయకులు, వైసిపి కార్యకర్తలు పాల్గొని రాఘవరెడ్డికి నివాళులర్పించారు.

ఉపాధి హామీ పథకంలో ఉద్యానవన పంటలు

ప్రజాశక్తి-పెద్దారవీడు



మండలంలోని తోకపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద రైతులు సాగు చేసుకున్న బత్తాయి తోటను డ్వామా పిడి కె శీనారెడ్డి శుక్రవారం పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఎవరైనా ఆసక్తి ఉన్న రైతులు మొక్కలు వేసుకోవాలంటే ఉపాధి హామీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఇప్పటివరకు పెద్దారవీడు మండలంలో 110 ఎకరాలు మంజూరు చేశారు. రైతులకు త్వరితగతిన బిల్లులు మంజూరు చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సాంబశివయ్య, ఇంజనీరింగ్ కన్సల్ట్ మంత్రునాయక్, క్షేత్ర సహాయ అధికారులు నాగార్జునరెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ పాఠశాలకు రెండు ట్రిబుల్ ఐటి సీట్లు

ప్రజాశక్తి-భట్టిప్రోలు



బొందలపాటి లక్ష్మి, కుందేటి అంజని

మండలంలోని అద్దేపల్లిలో ఉన్న సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఇద్దరు విద్యార్థులకు ట్రిబుల్ ఐటి సీట్లు దక్కాయి. కుందేటి అంజని, బొందలపాటి లక్ష్మిలకు సీట్లు లభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వేల్పురి నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సీట్లు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. పెదపులివర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బడుగు జశ్వంత్ కుమార్‌కు కూడా ట్రిబుల్ ఐటి నూజివీడులో సీటు లభించినట్లు పాఠశాల హెచ్ఎం తెలిపారు. జశ్వంత్ కుమార్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.



నూతలపాడులో పెట్రోలు బంకు స్థల పరిశీలన చేస్తున్న డిఎస్‌పి

పెట్రోలు బంకు ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం నూతలపాడులో హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన జరిగింది. బాపట్ల డిఎస్‌పి టి వెంకటేశ్వర్లు స్థల పరిశీలన చేశారు. అనంతరం పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పర్చూరు ఎస్ఐ చెంచు ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ నాటికి టార్గెట్లను అధిగమించాలి

ఏపిజిబి రీజినల్ మేనేజర్ ఇ శ్రీనివాస ప్రసాద్



ప్రజాశక్తి-పొదిలి: జూన్ నాటికి టార్గెట్లు పూర్తి చేసిన విధంగానే వచ్చే సెప్టెంబర్-2023 నాటికి ప్రతి ఒక్కరం లక్ష్యాలు అధిగమించే దిశగా కృషి చేయాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మార్కాపురం రీజినల్ మేనేజర్ ఇ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం సమావేశ మందిరంలో పొదిలి క్లస్టర్ పరిధిలోని బ్రాంచ్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం ఎస్‌బివై, పీఎం జెజెబివై, ఏపీ వై టార్గెట్లను అధిగమించేందుకు కృషి చేయాలని సూచించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేం దుకు మొబైల్ బ్యాంకింగ్, వాట్సాప్ బ్యాంకింగ్, మిస్డ్ కాల్ బ్యాంకింగ్, ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్స్, డిజి ఖాతా సౌకర్యాలను ఖాతాదారులకు వివరించి వారిని మన బ్యాంకులకు మరింత చేరువ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయ సీనియర్ మేనేజర్ సంతోష్ కుమార్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ సునీల్ గుప్తా, ఆవులమంద, కురిచేడు, దరిశి, రాజం పల్లి, పొదిలి, కొనకనమిట్ల, కనిగిరి, పామూరు, వేములపాడు, మర్రిపూడి, అరివేముల బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

20 మంది విద్యార్థులకు ఎన్‌సిసి "ఏ" సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-భట్టిప్రోలు: భట్టిప్రోలు టిఎం రావు ఉన్నత పాఠశాలలో రెండేళ్ల పాటు ఎన్‌సిసి శిక్షణ పొందిన విద్యార్థులకు శుక్రవారం 'ఎ' సర్టిఫికెట్లు అందజేసినట్లు హెచ్ఎం సి రామ కోటేశ్వరరావు తెలిపారు. అలాగే నూతనంగా మరో 26 మంది ఎన్‌సిసిలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. గుంటూరు 10వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఈ సర్టిఫికెట్లు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లికార్జున రావు, ఎన్‌సిసి ఉపాధ్యాయులు సత్యరత్న తదితరులు ఉన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

గుంటూరులోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఆదివారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన బల్లికురవ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్ఎంపి తోట వెంకటనరసయ్య తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు గుండె, నరాలు, మెదడు, వెన్నెముక మొదలగు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

జవాబుదారీతనంతో జగనన్న పాలన

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జవాబుదారీ తనంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని, నాలుగేళ్లుగా సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా అన్ని వర్గాల పేద ప్రజలకు చేరవేస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం పుల్లలచెరువు మండలంలోని ఐటివరం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను చేరవేయడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నామని తెలిపారు. దీనిని సహించలేని ప్రతిపక్షాలు ఉచితం పేరుతో రాష్ట్ర ఖజనాను ఖాళీ చేస్తున్నారని, అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారని గగ్గోలు పెడుతున్నాయని విమర్శించారు. ఇప్పటి వరకు 99.5 శాతం సంక్షేమ పథకాలు అమలు పరచినట్లు వివరించారు. జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాల ద్వారా నూటికి నూరుశాతం పథకాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ అందిస్తున్న జగనన్నను మరోసారి దీవిద్దామన్నారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడే జగనన్ననే తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు.



వాలంటీర్లు సేవలు వెలకట్టలేనివి..

వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్నారని, వారి సేవలు వెల కట్టలేనివని అన్నారు. వాలంటీర్లు అంటే జగనన్న సైనికులు అని, కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎంతో విశేష సేవలు చేశారని తెలిపారు. ఇన్ని సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న వాలంటీర్లు నిజమైన సంక్షేమ సారథులు అని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఇంతటి మంచి వాలంటీర్ వ్యవస్థ గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఏర్పాటు ఎక్కడా లేనే లేదని, గ్రామంలో ప్రజల ముంగిటకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు అందించటలో వాలంటీర్లు కషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనంతో వాలంటీర్లు ప్రజలకు సేవ చేస్తున్నారని, అటువంటి వారిపై నిందలు మోపడం హేయమైన చర్య అన్నారు. పవన్ కళ్యాణ్ పిచ్చిపట్టిన వాడిలా తన ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. పవన్ కళ్యాణ్ మాటలను చూస్తే బాబు స్క్రీప్‌ను ఫాలో అవుతున్నారని చెప్పారు.

చంద్రబాబు మాయలో పడవద్దు..

ఎన్నికలు దగ్గర పడుతుండడంతో లేనిపోని అబద్ధపు హామీలతో చంద్రబాబు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బాబు మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. 2014లో 600కు పైగా అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ హామీ నెరవేర్చలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారని దుయ్యబట్టారు. టిడిపి భూటకపు హామీలను నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని చెప్పారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు 700 సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, ఎంపిపి మందా లాజర్, జడ్పిటిసి వాగ్యా నాయక్, మండల సచివాలయ కన్వీనర్ దోమకాళ్ల వెంకటేశ్వర్లు, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమర్, తహశీల్దార్ దాసు, ఎంపిడివో మరియదాసుతో పాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన డాక్టర్ సజ్జా హేమలత

ప్రజాశక్తి-చీరాల



చంద్రబాబుకు బొకే అందజేస్తున్న డాక్టర్ సజ్జా హేమలత

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిడిపీ సీనియర్ మహిళా నాయకురాలు, పొన్నూరు మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత మహాశక్తి కార్యక్రమంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆమె పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా మహిళల కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి చీరాల నియోజకవర్గంలో పనిచేస్తూ ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించాలని చంద్రబాబు ఆమెకు సూచించారు. ఇటీవల ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని పలు అంశాలలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్లు, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, పలు నూతన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పార్టీ కార్యక్రమాలను నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో నిర్వహిస్తూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేస్తూ ఆ దిశగా తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.



సన్మానం పొందిన బదిలీ అయిన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని బండివెలిగండ్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఇటీవల ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన మారంరెడ్డి యల్లమందారెడ్డి, అట్లూరి రామారావు, గంగవరపు సునీత, అన్నమ్మ, ఆశాబీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పి తిరుపతమ్మ, టి ఆదిశేషయ్య, పి శ్రీనివాసులు, పి గోవిందయ్య, బి శ్రీనివాసరెడ్డి, జి తిరుపతమ్మ, వై రవికుమార్, ఎస్‌కె చిన కాశీమ్‌లు ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులైన కె. రఘురామయ్య, బి. రమాదేవి హాజరై వారి సేవలను గుర్తిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సమీప పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జి వేణు, జి రంగస్వామి, హరికృష్ణ, రవి, చంద్రబాబు, సుభాని, మెహబూబ్ బాషా, నాగరాజమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఘనమైన వీడ్కోలు పలికారు.

అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం: కలెక్టర్

ప్రజాశక్తి-చీరాల

అభివృద్ధి, సంక్షేమాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను కల్పిస్తోందని, ఆ దిశగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు పంచాయతీలో జరిగాయని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం వేటపాలెం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి వాడరేవు రోడ్డు వరకు రూ.1.24 కోట్ల నిధులతో నిర్మించిన రెండు వరసల సిసి రోడ్డును, కొత్తపేట గ్రామ పంచాయతీలో రూ.25 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను కలెక్టర్ రంజిత్ బాషా, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి కలిసి ప్రారంభించారు. సిసి రోడ్లకు శుక్రవారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించగా, తదుపరి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. ప్రజల ఇంటి వద్దకే రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అందిస్తోందని జిల్లా కలెక్టర్ చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతిరోజు జిల్లాలో సుమారుగా 50 వేల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా

గ్రామ సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులకు రూ.20 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. బాపట్ల జిల్లాలోనూ, చీరాల నియోజకవర్గంలోనూ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసే శాసనసభ్యులు ఉండడం ద్వారా అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు అందుతుందన్నారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. చీరాల నియోజకవర్గానికి కేటాయించిన నిధులు సద్వినియోగం చేస్తూ రహదారులు చక్కగా నిర్మించారని అభినందించారు. వేటపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు రూ.40 లక్షల నిధులు విడుదల చేస్తూ అధికారికంగా అనుమతి పత్రాలను శాసనసభ్యులకు అందజేశారు. చీరాలలో రహదారుల విస్తరణ పనులు చేయాల్సిన అవసరముందని అన్నారు. ప్రజల మనోభావాలను తెలుసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన అందిస్తున్నారని చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాలకు రూ.67 కోట్లతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరు అయ్యిందన్నారు. రూ.467 కోట్లతో ఓడరేవు అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. చీరాల పట్టణంలో మురికి నీటి వ్యవస్థ అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో పి సరోజిని, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసులు, చీరాల ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్, తహశీల్దారు అశోక్‌వర్ధన్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మక్కపల్లికి ఏర్పాటుచేసిన బస్సు

10 సంవత్సరాల తరువాత..

లక్ష్మక్కపల్లికి ఆర్‌టిసి బస్సు సౌకర్యం

ప్రజాశక్తి-పిసిపల్లి

10 సంవత్సరాల తరువాత మండలంలోని మారుమూల ప్రాంతమైన లక్ష్మక్కపల్లికి ఆర్‌టిసి బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేసినట్లు సర్పంచి మచ్చా మాలకొండయ్య తెలిపారు. 10 సంవత్సరాలకు ముందుకు ఆ గ్రామం నుండి కనిగిరికి ఆర్‌టిసి బస్సు సర్వీస్‌ ఉండేది. ఆ తరువాత బస్సు సర్వీస్‌ను రద్దు చేశారు. అందువలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. లక్ష్మక్కపల్లె వారు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పెదఇర్లపాడు హైస్కూల్‌కు ఆటోలకు వచ్చే వారు. ఒక్కొక్క విద్యార్థి నెలకు రూ.300ల ప్రకారం అద్దె చెల్లించి ఆటోకు వచ్చే వారు. ఈ విధంగా కొందరు విద్యార్థులు మాత్రమే వచ్చే వారు. రూ.300లు కూడా చెల్లించలేని వారు బడికి దూరమయ్యారు. మండల కార్యాలయానికి చేరుకోగా బస్సు లేకపోవడంతో వందల రూపాయలు బాడుగలు చెల్లించే వారు. ఈ విషయాన్ని సర్పంచి మాలకొండయ్య కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదనయాదవ్‌ ద్వారా జిల్లా కలెక్టర్‌ దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన కలెక్టర్‌ దినేష్‌కుమార్‌ వెంటనే ఆర్‌టిసి వారికి 24 గంటలలోపు ఆర్‌టిసి బస్సు సర్వీస్‌ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో ఆ గ్రామానికి ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించినట్లు సర్పంచి తెలిపారు.

లింగన్నపాలెం మీదుగా సర్వీస్‌ నడపాలి

లక్ష్మక్కపల్లె గ్రామానికి వచ్చే ఆర్‌టిసి బస్సును లింగన్నపాలెం మీదుగా నడపాలని ఆ గ్రామస్తులు శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కోరారు. మొత్తం మీద రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న వెంగన్నపాలెం మీదుగా బస్సు నడిపితే సుమారు 30 మంది విద్యార్థులు పెదఇర్లపాడుకు వచ్చి చదువుకొనే అవకాశం ఉంటుందని గ్రామ నాయకుడు బొమ్ము దత్తాత్రేయరెడ్డి శాసనసభ్యులను కోరినట్లు తెలిపారు. ఇలా బస్సును నడపడం వలన 30 మంది విద్యార్థులతో 300 మంది ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన వివరించారు.

'ఆదర్శ' విద్యార్థులకు ట్రిబుల్‌ ఐటి సీట్లు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు 8మంది ట్రిపుల్‌ఐటి సీట్లు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌ వివి రమణయ్య శుక్రవారం తెలియజేశారు. ఏ మణికంఠ, ఎస్‌ పవన్‌కుమార్‌రెడ్డి, ఎన్‌ వెంకటదివ్యలక్ష్మి, బి మనోహర్‌రెడ్డి నూజివీడు ట్రిపుల్‌ఐటి కళాశాలలో సీట్లు సాధించటం జరిగిందని,ఎసంతోష్‌,టి సిద్దార్థలు శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటి కళాశాలలో , డి ప్రియమణి,ఎన్‌ బద్రీనాథ్‌లు ఒంగోలు ట్రిపుల్‌ఐటి కళాశాలలో సీట్లు సాధించటం జరిగిందన్నారు. గత ఏడాది 4గురు విద్యార్థులు ట్రిపుల్‌ఐటి సీట్లు సాధించగా ఈ ఏడాది 8 మంది విద్యార్థులు ట్రిపుల్‌ఐటి సీట్లు సాధించటం సాధించటం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

'చంద్రయాన్‌-3' విజయంలో భాగస్వామి కావటం సంతోషకరం

చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి



చంద్రయాన్‌3లో ఉపయోగించిన విడిభాగాలు

విజయవంతమైన చంద్రయాన్‌–3 ప్రయోగంలో భాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్‌ చైర్మన్‌, శ్రీవెంకటేశ్వర ఏరో స్పేస్‌ ప్రవేట్‌ లిమిటెడ్‌ ఎండి చింతలచెరువు సత్యనారాయణరెడ్డి తెలియజేశారు. సిబిఎస్‌ప్రాడ్‌, ఎస్‌200నాజిల్స్‌, ఎల్‌110సెపరేషన్‌ సిస్టమ్‌, కోర్‌ సెపరేషన్‌ సిస్టమ్స్‌ భాగాలను చంద్రయాన్‌3కు తమ సంస్థ నుంచి అందించటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వెనుకబడిన కనిగిరి ప్రాంతానికి చెందిన తాను ఇంత గొప్ప విజయంలో భాగస్వామిని అవటం గర్వణీయమని తెలిపారు.

నేడు ఆడిటోరియం భవనం ప్రారంభం

పాకలలో ప్రారంభించనున్న కలెక్టర్‌ దినేష్‌ కుమార్‌

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాకల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్‌ హైస్కూల్లో శనివారం స్వర్ణోత్సవ ఆడిటోరియం ప్రారంభోత్సవం జరగ నుందని పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌ సభ్యులు శుక్రవారం తెలిపారు. పాకల జిల్లా పరిషత్‌ హైస్కూల్లో హైస్కూల్‌ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2019లో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆ వేడుకలు అనంతరం సైకిల్‌ షెడ్‌, టాయిలెట్స్‌, డ్రింకింగ్‌ వాటర్‌, స్టడీ మెటీరియల్‌తోపాటు సుమారు 43 లక్షలు వ్యయంతో స్వర్ణోత్సవ ఆడిటోరియం నిర్మాణం చేయడం జరిగిందని, శనివారం ఉదయం స్వర్ణోత్సవం ఆడిటోరియం భవనాన్ని జిల్లా కలెక్టర్‌ ఎస్‌.దినేష్‌ కుమార్‌ ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌ సభ్యులు కోరారు.



ఆడిటోరియం భవనం

ఊళ్లపాలెం గుడికి ఈవోను నియమించండి

-హైకోర్టు ఆదేశాలు అమలు చేయండి - గ్రామస్తులు వేడుకోలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం ఊళ్లపాలెంలో ఉన్న శ్రీకోదండ రామస్వామి ఆలయానికి ఇఒను నియమించాలని గ్రామ ప్రజలు శుక్రవారం విలేకరుల సమావేశంలో కోరారు. రామాలయం ఆస్తులు కరిగిపోతున్న తరుణంలో ప్రభుత్వం నియమించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఈ ఆలయానికి చరిత్ర ఘనంగా ఉన్న ప్రస్తుతం మాత్రం ఈ ఆలయంలో పూజలు అంతంతమాత్రంగానే జరుగు చున్నాయి. ఈ ఆలయానికి నియమించాలని కోరారు. ఈ ఆలయానికి గతంలో ఉన్న చైర్మన్‌ ద్వారానే ఆస్తులు అరిగిపోయాయని తెలిపారు. మద్రాస్‌ రాష్ట్రంలో మీ చెన్నై సెంట్రల్‌లో ఉన్న 50 సెంట్లు భూమి అల్లూరు మండలం కొప్పుల లో ఉన్న సర్వే నెం.171/2 ఎకరాల భూమి ఎండోమెంట్‌ డాక్యుమెంట్లలో లేకుండా గత ఆలయ చైర్మన్‌ రికార్డులు తారుమారు చేశారని తెలిపారు. ఈ ఆస్తులపై గ్రామస్తులు కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ ఆస్తులపై హైకోర్టులో అప్పీలు చేశారు. అంత జరుగుతున్న ఈ ఆలయానికి ఇఒను నియమించకపోవడం వెనుక చైర్మన్‌ హస్తం ఉందని గ్రామ ప్రజలు తెలిపారు. దేవస్థానానికి అధికారులు, కార్యదర్శులనూ నియమించడంతో దేవస్థానానికి ఉపయోగ పడుతుందన్నారు. హైకోర్టు ఆదేశించిన కూడా దేవాదాయశాఖ అధికారులు పూర్తిస్థాయిలో పని చేయడం లేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌ చెప్పినా కూడా వినడంలేని పరిస్థితిలో ఉందన్నారు. దేవదాయ శాఖ అధికారులు ఇప్పటికైనా హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరారు.

సైకో పాలన పోవాలి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్‌ ఉగ్ర

- 20 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కనిగిరి

సైకో జగన్‌ పాలన పోవాలని సైకిల్‌ పాలన రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్‌ డాక్టర్‌ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలియజేశారు. కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో పిసిపల్లి మండలం పెదవరిమడుగు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరటం జరిగింది. ఈ సందర్భంగా వారికి పార్టీకండువాలను కప్పి డాక్టర్‌ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. జగన్‌మోహన్‌రెడ్డి అరాచక, నిరంకుశపాలనతో ప్రజలు విసుగుచెంది ఉన్నారని.. రాష్ట్రం బాగుపడాలన్నా అభివృద్ధి చెందాలన్నా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావటమొక్కటే మార్గమని విశ్వసిస్తున్నారని తెలిపారు. అందుకే టిడిపిలోకి వలసలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పిసిపల్లి మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్‌ ఉగ్ర



సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

ఒంగోలులో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్‌

స్థానిక 19వ డివిజన్‌ హౌసింగ్‌ బోర్డు కాలనీ సచివాలయం వద్ద నిర్వహించిన సురక్ష సభకు స్థానిక కార్పొరేటర్‌ ఈదర వెంకట సురేష్‌ బాబు (చిన్నారి) అధ్యక్షత వహించారు. కార్పొరేషన్‌ అసిస్టెంట్‌ కమిషనర్‌ వీరాంజనేయులు, వైసిపి డివిజన్‌ అధ్యక్షులు రాజేష్‌, రెవిన్యూ ఆఫీసర్‌ బాస్కర్‌, 21వ డివిజన్‌ కార్పొరేటర్‌ యనమల నాగరాజు, కో ఆర్డినేటర్‌ కొమ్ము రవిచంద్ర, స్థానిక వైసిపి నాయకులు కారుణాకర్‌, భాగ్యనగర్‌ రవి, సురేష్‌, పృధ్వీ, రాజు, పాల్గొన్నారు. వివిధ సర్టిఫికేట్ల కోసం అప్లై చేసిన దాదాపు 500 మందికి వారికి కావాల్సిన సర్టిఫికేట్లను అందజేశారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 30వ డివిజన్‌ ,31వ డివిజన్‌ గద్దలగుంట, మామిడిపాలెం సచివాలయాల పరిధిలో డోర్‌టుడోర్‌ సర్వేను ప్రారంభించారు. ఈసందర్భంగా కమిషనర్‌ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికేట్లను ప్రజలకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. వాలంటీర్లు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రజలకు ఎలాంటి సర్టిఫికేట్లు అవసరమో గుర్తించాలని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

18వ డివిజన్‌ వెంగముక్కపాలెం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన సురక్ష క్యాంపుకు కమిషనర్‌ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా జాయింట్‌ కలెక్టర్‌ శ్రీనివాసులు, మేయర్‌ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్‌ వేమూరి బుజ్జి, ఒడా చైర్మన్‌ శింగరాజు మీనా కుమారి, ఒంగోలు సచివాలయాల కన్వీనర్‌ షేక్‌ జిలానీ బాషా, పలు డివిజన్‌ల కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వివిధ సర్టిఫికేట్ల కోసం రిజిస్టర్‌ చేసుకున్న వారికి సర్టిఫికేట్లను అతిథుల చేతులమీదుగా అందజేశారు.

20వ డివిజన్‌ భాగ్యనగర్‌ సచివాలయం పరిధిలో సురక్ష క్యాంపు జరిగింది. కార్యక్రమంలో నగర మేయర్‌ గంగాడ సుజాత, ఒడా చైర్మన్‌ శింగరాజు మీనా కుమారి, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్‌ మేదరమెట్ల శంకర్‌రెడ్డి, కార్పొరేషన్‌ ఇంజినీర్‌ కె మాల్యాద్రి, స్థానిక కార్పొరేటర్‌ పసుపులేటి విజయలక్ష్మీ, 32వ డివిజన్‌ కార్పొరేటర్‌ తాడి కృష్ణలత, పలువురు కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పసుపులేటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

'సురక్ష'తో పేదలకు పూర్తిస్థాయిలో పథకాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

జగనన్న సురక్ష కార్యక్రమంతో గ్రామాల్లో ఉన్న పేదలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని మార్కాపురం మాజీ శాసన సభ్యులు, వైఎస్‌ఆర్‌ కాంగ్రెస్‌ పార్టీ జిల్లా అధ్యక్షులు జంకె.వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాకల రెండవ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ వాలంటీరులపై లేనిపోయిన మాటలు మాట్లాడిన వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో కొండెపి వైఎస్‌ఆర్‌ కాంగ్రెస్‌ పార్టీ ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వెంకటరెడ్డి, వైఎస్‌ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, చింతపల్లి హరిబాబు, డాకా పిచ్చిరెడ్డి, తన్నీరు సుబ్బారావు, సర్పంచ్‌ బల్లెల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు గొల్లమూడి అశోక్‌రెడ్డి, ఏపూరి శ్రీను, కోడూరి వెంకయ్య, తాతయ్య, బుజ్జమ్మ, పర్చీన్‌ ఎండిఒ షేక్‌.జమీఉల్ల డిప్యూటీ తహశీల్దార్‌ తన్నీరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం పాకలలో ఉన్న వైఎస్‌ఆర్‌ కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకులు గొల్లమూడి సుందరరామిరెడ్డి నివాసానికి జంకె వెంకటరెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

పిసిపల్లి: పిసిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి శ్రీనివాసులు, పిసిపల్లి ఎంపిడిఒ కె.శ్రీనివాసరెడ్డి, జెసిఎస్‌ కన్వీనర్‌ శీలం సుదర్శనం, మేకల మాల్యాద్రి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పరిమి వెంకటరావు, స్థానిక సర్పంచి టి.మరియమ్మ, ఎంపిటిసి గుంటగాని స్వప్నకుమారి పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న జంకె, వరికూటి

హనుమంతునిపాడు: నందనవనం, హనుమంతపురం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, తహశీల్దార్‌ హరిబాబు, ఎండిఒ జీవి.కష్టారావు, ఎంపిటిసి సూరిశెట్టి నారాయణస్వామి, సచివాలయాల కన్వీనర్‌ మద్ది తిరపతయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

జరుగుమల్లి: సురక్ష సమస్యల పరిష్కార వేదిక అవుతుందని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండల కేంద్రమైన జరుగుమల్లి సచివాలయం లో ఆయన శుక్రవారం జగనన్న సురక్ష పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్‌ యస్‌ ఉషారాణి, వైసీపీ నాయకులు దుంపా అనిల్‌ కుమార్‌ రెడ్డి, మారెడ్డి జయరామి రెడ్డి, జెసియస్‌ ఇన్‌చార్జి తాటికొండ రామచంద్రరావు, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, బత్తిన మనోహర్‌, కసుకుర్తి బద్రి, రూబెన్‌ గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకే 'సురక్ష'

జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష కార్యక్రమని జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మొగల్లూరు, హుస్సేన్‌పురం సచివాలయాలలో ఎంపిడిఓ తాతపూడి సుకుమార్, తహశీల్దార్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కనిగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ వైఎం.సరితారెడ్డి, హెచ్‌ఎం.పాడు జడ్‌పిటిసి దద్దాల నారాయణ, నాగూర్‌యాదవ్, తాతపూడి దేవసహాయం, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిఎస్‌పురం: జగనన్న సురక్ష ద్వారా ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు పొందాలని ఎంపిడిఓ ఈశ్వరమ్మ, తహశీల్దార్ షేక్.నాగులమీరా, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు తెలిపారు. సిఎస్.పురంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఇఓఆర్‌డి సుందరామయ్య, సర్పంచ్ శ్రీరాం పద్మావతి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, వైసీపీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, పాలకొల్లు వేంకటేశ్వరరెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: మండలంలోని కొలుకుల, గంజివారిపల్లి గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తహశిల్దార్ కె రవీంద్రారెడ్డి, ఎంపిడివో నాగేశ్వర ప్రసాద్, డిప్యూటి తహశిల్దార్ ఉప్పలపాటి విజయలభాస్కర్, ఈవోఆర్డి ఈదుల రాజశేఖర్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెపూడి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కమలా విద్యార్థులకు ట్రిబుల్ ఐటిలో సీట్లు

ప్రజాశక్తి-మార్కాపురం



హస్మిత



రాఘువేంద్ర

మార్కాపురం పట్టణంలోని కమలా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ఇద్దరు ఒంగోలులోని ట్రిపుల్ ఐటి నందు సీట్లు సాధించినట్లు విద్యా సంస్థల వైస్ చైర్మన్ పెనుగొండ పవన్‌కుమార్ శుక్రవారం తెలిపారు. సీటు సాధించిన పి.సాయిరాఘవేంద్రరెడ్డి, డి.హస్మితాబాయిని అభినందించారు.

మద్దిపాడు: మండల పరిధిలోని ఇనమనమెల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం నాగ కళ్యాణి శుక్రవారం తెలిపారు. పది ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన పి లక్ష్మీ రిషిక, ఏ వర్షిని, ఆర్. లక్ష్మి అక్షయ ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

పొన్నలూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన పాలడుగు వైజయంతి త్రిబుల్‌ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటరావు తెలిపారు. విద్యార్థికి పాఠశాల విద్యాకమిటి ఛైర్మన్ పికోటిబాబు, జడ్‌పిటిసి సభ్యులు జెజవాడ వెంకటేశ్వర్లు, పాఠశాల అభివృద్ధి కమిటి సభ్యులు ముండ్లమూరి వెంకటేశ్వర్లు, విశ్వేశ్వరరావు, వెలగపూడి శ్రీనివాసరావు, గ్రామ ఉపసర్పంచి బోడా రాజేశ్వరి అభినందనలు తెలిపారు.

కొమరోలు: స్థానిక ఎస్బిఎన్ ఆర్‌ఎమ్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆసిన్, గీతిక త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించినట్లు కరస్పాండెంట్ బందుగుల నారాయణ రెడ్డి తెలిపారు. షేక్ ఆసిన్‌కు శ్రీకాకుళం ట్రిబుల్ ఐటి కళాశాలలో, కే.గీతిక ఒంగోలు ఐటి కళాశాలలో సీటు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థినులను కరస్పాండెంట్ బందుగుల నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బి.వి.సుబ్బారెడ్డి, రేవతి అభినందించారు.



ఆసిన్




గీతిక

కస్తూరిబా ప్రిన్సిపల్‌గా రేష్మా

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్‌గా షేక్ రేష్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న కటకం సజన పామూరు కేజీబీవీకి బదిలీ కాగా ఆమె స్థానంలో ప్రభుత్వం నూతనంగా చేపట్టిన నియామకాలలో భాగంగా పామూరుకు చెందిన షేక్ రేష్మను స్థానిక కేజీబీవీ ప్రిన్సిపాల్‌గా నియమించారు.



రేష్మా

యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలి

టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య

ప్రజాశక్తి-కొండపి



మాట్లాడుతున్న దామచర్ల సత్య

వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య కోరారు. శుక్రవారం నాడు టంగు టూరు మండలంలోని జమ్ములపాలెం, కాకుటూరి పాలెం, జయవరం, సాదువారిపాలెం, నుంచి కొండపి మండలం కె.ఉప్పలపాడు, వెన్నూరు, కట్టుబడిపాలెం, చినవెంకన్నపాలెం, చోడవరం, ముప్పవరం, పెరిదేపి, కొండపి, కట్టావారిపాలెం, నేతివారిపాలెం గ్రామం వరకు ప్రతి గ్రామంలో ఆగి తేదేపా నాయకులతో ఈ నెల 17,18 వ తేదిలలో పొన్నలూరు మండలంలోని జరగబోయే యువగళం పాదయత్ర విజయవంతం ఎలా చేయాలో నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా కొండపిలోని టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో సత్య మాట్లాడారు. ఈ నెల 17న పొన్నలూరు మండలంలోని మాలపాడ నుంచి చెరుకుంపాలెం వరకు పాదయాత్ర కొనసాగుతుం దన్నారు. 18న చెరుకుంపాలెం నుంచి అగ్రహారం వరకు కొనసాగి అక్కడ భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి యువకులు 17వ తేదీ నాడు ద్విచక్రవాహనాలతో ర్యాలీలో పాల్గొనాలని, అలాగే 18వ తేదీ బహిరంగ సభకు గ్రామాలలోని మహిళలు, యువకులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బి.యలమందనాయకుడు, బత్తుల నారాయణస్వామి, వసంతరావు, నరసారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కాలేషా, బి.సోమయ్య, ఎన్.సుబ్బరామయ్య, వై.పెద్దోడు పాల్గొన్నారు.

టంగుటూరు: నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు కామని నాగశ్రీను పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక సింగరాయకొండ రోడ్డులోని మండల టిడిపి కార్యాలయంలో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 17, 18 తేదీలలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొండపి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంటు అధికార ప్రతినిధి మొఘల్ కాలేషా బేగ్, టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పెరికల దయానందం పాల్గొన్నారు.



అర్జీ ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

అక్రమ ఫీజులు అరికట్టాలి

ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న అక్రమ ఫీజులను అరికట్టాలని శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కమిటీ నాయకులు గిద్దలూరు డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, జీవన్, రియాజ్, ప్రసాద్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని రైతులందరూ పంట నమోదును ఆయా రైతు భరోసా కేంద్రాల వద్ద చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ తెలిపారు. శుక్రవారం వ్యవసాయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పంట నమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వం ద్వారా అందే రాయితీలన్నీ వర్తిస్తాకయని తెలిపారు.

షేడ్ నెట్ నర్సరీలకు రిజిస్టర్ తప్పనిసరి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

షేడ్ నెట్ నర్సరీలను తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకొని లైసెన్సు కలిగి ఉండాలని యర్రగొండపాలెం ఉద్యాన అధికారి పల్లకి ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పుల్లల చెరువు మండలంలోని కవలకుంట్ల, పుల్లలచెరువు, రాచకొండ గ్రామాలల్లో గల షేడ్ నెట్ నర్సరీలను తనిఖీ చేశారు. లైసెన్సు ఉన్న నర్సరీలలో మాత్రమే నారు కొనుక్కోవాలని సూచించారు. కొన్ని నర్సరీల యజమానులకు నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు కొండా నాయక్, హనుమానాయక్, కోటేశ్వరరావునాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకయ్య

జడా కోటయ్యకు నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

ఎల్‌ఐసి ఏజెంట్, వరల్డ్ విజన్ సంస్థలో పనిచేసిన జడా కోటయ్య గుండెపోటుతో మతి చెందారు. ఈ సందర్భంగా పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య శుక్రవారం అరుంధతి నగర్ కు విచ్చేసి జడా కోటయ్య భౌతికకాయానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఆదాయ పన్ను శాఖ అధికారి కురుగుంట్ల సిల్వన్‌రాజ్, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, తేళ్ల డేవిడ్, దండేల వినోద్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ప్రజశక్తి-పెద్దదోర్నాల

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఎస్సై అంకమ్మరావు తెలిపారు. శుక్రవారం పెద్ద దోర్నాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్డులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, ఉపాధ్యాయుడు మోటే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ఫెన్సింగ్‌ను సబ్సిడీపై ఇవ్వాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

రైతులకు సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్‌ను సప్లయ్ చేయాలని జడ్పిటిసి మేకల శ్రీనివాసులు కోరారు. స్థానిక రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం సలహా మండలి చైర్మన్ పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడిఏ ఏవి రమణ మాట్లాడారు. సలహా మండలి చైర్మన్ పాలకొల్లు వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మేకల శ్రీను, ఏడిఎ ఏవి రమణ, ఏవో మధు, వైయస్సార్ టి యు సి జిల్లా అధ్యక్షుడు మేకల తిరుపతయ్య (బాలు), వైఎస్‌ఆర్సిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, సచివాలయాల మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

108 వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-సిఎస్‌పురం

సిఎస్.పురం మండల కేంద్రంలో 108 నూతన వాహనాన్ని జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి మురళి, 108సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మండలంలోని క్రిష్టంశెట్టిపల్లి, ఓబులాపురం రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులకు జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి శైలజా రాణి మాట్లాడుతూ సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల తక్కువఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాదికారి శేషమ్మ ,మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి, ఉద్యానశాఖ అధికారి విష్ణు ప్రియ, వెలుగు సిసి కల్పన, రైతు భరోసా సిబ్బంది ఫాతిమా, సుబ్బారావు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

16న మాదిగ ఉద్యోగుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఒంగోలులోని యన్‌టిఆర్ కళాక్షేత్రం నందు ఈ నెల 16వ తేదిన మాదిగ ఉద్యోగుల ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించనున్నట్లు మాదిగ ఉద్యోగుల తాలూకా అధ్యక్షులు ఆలేటి నాగయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయం నందు మాదిగ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. సదస్సుకు యంఆర్‌పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో పుల్లలచెరువు మండల అధ్యక్షులు బూదాల చిన్నయ్య, త్రిపురాంతకం మండల అధ్యక్షులు గుంటి అబ్రహాం పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-మద్దిపాడు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఈ నెల 17వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. మండల పరిధిలోని నాగన్నపాలెం, గుండ్లపల్లి, మల్లవరం, దొడ్డవరం, ఇనమనమెల్లూరు, ఘడియపుడి, వెల్లంపల్లి గ్రామాలలో కరపత్రాలను పంపిణీ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు చేయాలని, కాలువల్లో పూడికలు తీసి చివరి భూములకు నీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, కనపర్తి సుబ్బారావు కోరారు.

బీసీల అభ్యున్నతికి కృషి

టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వెనుకబడిన, బిసి వర్గాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజి తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం వడ్డెర సమితి నాయకులు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో నూకసాని బాలాజీ మాట్లాడుతూ బిసిలను అభివద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్లాలనే లక్ష్యంతో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బిసి సాధికారత సమితులను ఏర్పాటు చేసి వెనుకబడిన వర్గాల అభివద్ధి కోసం కషి చేస్తున్నారన్నారు. వడ్డెర సాధికార సమితి కమిటీ త్వరగా ఏర్పాటు చేసుకొని వారి సమస్యల పరిష్కారానికి అందరూ కలసి కషి చేయాలని వడ్డెర సాధికార జిల్లా అధ్యక్షుడు బి.వెంకట రత్నంకు సూచించారు. అదేవిధంగా ఈ నెల 17వ తేదీ నుండి ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు "యువగళం" పాదయాత్ర జరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ ఈ పాదయాత్రలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని నూకసాని బాలాజీ విజ్ఞప్తి చేసారు. జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షుడు బి.వెంకట రత్నం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తనపై నమ్మకంతో ఎంతో బాధ్యత కలిగిన అధ్యక్ష పదవిని ఇచ్చిందని, వడ్డెర సామాజిక వర్గ అభివద్ధి కోసం శాయశక్తులా కషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని, త్వరలోనే వడ్డెర సాధికార సమితి కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళతామన్నారు. సమావేశ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు బత్తుల వెంకటరత్నం, గిద్దలూరు నియోజక కన్వీనర్ వల్లెపు కోటేశ్వరరావు, కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ దేవండ్ల మాధవ్, చల్లా శ్రీనివాసులు, చల్లా వెంకటేష్, వడ్డెర సమితి నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజా సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలన్నిటికీ త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని శాప్ నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పుమాగులూరు కొప్పెరపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైతన్య పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ సాంకేతిక కారణాల వల్ల చిన్న చిన్న సమస్యలతో సంక్షేమ పథకాలు అందని వారు జగనన్న సురక్ష పథకం ద్వారా సమస్యలు పరిష్కరించుకొని అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చని అన్నారు. పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే దృఢ సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు నాయకులు, అధికారుల చుట్టూ తిరిగే వారని, కానీ నేడు జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం కోసం వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది గడప గడపకూ తిరుగుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజలంతా మరొకసారి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య, బాపట్ల పార్లమెంటు యూత్ అధ్యక్షులు కల్లి ఆంజనేయ ప్రసాద్ రెడ్డి, సర్పంచులు బండారు వెంకాయమ్మ గురవయ్య, పసుమర్తి మహాలక్ష్మమ్మ, తహశీల్దారు రవిబాబు, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్‌విపి కుమారి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, జేసిఎస్ మండల ఇన్‌ఛార్జి టి నరేష్, పంచాయతీ కార్యదర్శులు అనిల్, వీఆర్వో శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పత్రాలు అందిస్తున్న బాచిన కృష్ణచైతన్య

అద్దంకి: ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం అయిన జగనన్న సురక్ష ప్రజలకు సాయం చేయడానికి ప్రతి గడపకూ చేరుకోవడం ద్వారా పాలనలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోందని శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని గుంజివారిపాలెం సచివాలయ ప్రజలకు అవసరమైన పథకాలు, సర్టిఫికెట్‌లను స్థానిక పురపాలక సంఘ కార్యాలయం సమావేశంలో బాచిన కృష్ణ చైతన్య అందజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించడానికి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వేను నిర్వహిస్తోందని అన్నారు. సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సచివాలయంలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ శిబిరాలు ధ్రువపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఒక వేదికగా పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్ పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్లు కె అనంతలక్ష్మి, పద్మేష్, వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి, వైసిపి నాయకులు సందిరెడ్డి రమేష్, కమిషనర్, పురపాలక సంఘం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ డి మల్లికార్జున రావు అన్నారు. మండలంలోని పేటేరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలు వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే వాటిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయమే ఈ కార్యక్రమమని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు 680 మంది సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివపార్వతి, ఈవోపీఆర్డీ మల్లికార్జునరావు, సర్పంచ్ కనపర్తి వసుమతి కనపర్తి రవికిరణ్, వైస్ ఎంపీపీ రావు నెప్రూా లక్ష్మి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: పర్చూరు మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మొత్తం 952 మందికి సర్టిఫికెట్లు అందజేసినట్లు తహశీల్దారు సంధ్యశ్రీ తెలిపారు. మండలంలోని తిమ్మరాజుపాలెంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 369 మంది లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్లను తహశీల్దారు సంధ్యశ్రీ పంపిణీ చేశారు. నూతలపాడులో జరిగిన కార్యక్రమంలో 583 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రద్యుమ్నకుమార్, సర్పంచ్ కాకర్లమూడి చిన్నయ్య, జెసిఎస్ కన్వీనర్ ముప్పాళ్ల రాఘవయ్య, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి-నగరం

మండలంలోని పెదపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వేమూరి రమేష్‌బాబు వ్యవసాయ విస్తరణ అధికారి నాగ శ్రీనివాసరావుతో కలిసి విత్తనాల దుకాణాలు తనిఖీ చేశారు. ప్రతి ఒక్క రైతు విత్తనాలను లైసెన్సు ఉన్న డీలర్ దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలని, బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని, తీసుకున్న బిల్లు పంట కాలం పూర్తి అయ్యే వంకు జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని సూచించారు. తద్వారా విత్తనాల ద్వారా ఏదైనా సమస్య వచ్చినప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా మండలంలోని రైతులు అందరూ పిఎం కిసాన్ పథకానికి సంబంధించి ఇకెవైసి ప్రతి ఒక్క రైతు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పిఎం కిసాన్ పథకానికి అర్హులైన రైతులందరూ, నగదు జమ అవుతున్న రైతులందరూ నిత్యం కిసాన్ పథకానికి సంబంధించిన నగదు జమ కావాలంటే ఈ నెల 31వ తేదీ లోపు అందుబాటులో ఉన్న గ్రామ సచివాలయం, మీ సేవ, కామన్ సర్వీస్ సెంటర్‌లో మీ పొలం పాస్‌బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు మీ ఆధార్‌కు లింక్ అయివున్న మొబైల్ నెంబర్ తీసుకుని వెళ్లి ఇకెవైసి తప్పని సరిగా చేయించుకోవాలని అన్నారు.



విత్తన దుకాణాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

అధ్వానంగా శ్మశానవాటిక

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామంలో ఉన్న హిందూ శ్మశాన వాటిక, ముండ్లకంప, చిల్ల చెట్లతో నిండి ఉందని వాటిని తొలగించే నాథుడే లేరని గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ శ్మశాన వాటిక బస్టాండ్ సెంటర్‌ను ఆనుకొని, అద్దంకి నార్కెట్ పల్లి రహదారి పక్కనే ఉంది. గ్రామంలో మృతి చెందిన వారికి అంత్యక్రియలు ఇక్కడే నిర్వహిస్తుంటారు. శ్మశాన వాటికలోని చిల్ల చెట్లను తొలగించకపోవడంతో, విష సర్పాలకు నిలయంగా మారింది. ఇటీవల మృతదేహాన్ని శ్మశాన వాటికలోకి తీసుకుపోయిన వారికి పాములు కంటబడటంతో భయంతో మృతదేహాన్ని వదిలేసి జనం పరుగులు తీసిన ఘటనలు ఉన్నాయి. ఈ శ్మశాన వాటిక హైవే రహదారికి పక్కనే ఉండడంతో, కొందరు కొంత శ్మశాన భూమిని ఆక్రమించుకున్నారు. గ్రామంలో 10 వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి శ్మశానంలో నిండివున్న చిల్లచెట్లను తొలగించాలని, బోరింగ్ ఏర్పాటు చేయాలని, శ్మశాన స్థలం ఆక్రమణకు గురికాకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



అభివృద్ధికి నోచుకోని శ్మశానం

కుందేరు ఆక్రమణలను అరికట్టాలి: దళిత బహుజన పార్టీ

ప్రజాశక్తి-చీరాల: కుందేరు ప్రాంతం అంతా రోజురోజుకూ ఆక్రమణకు గురై అక్రమ నిర్మాణాల కట్టడాల్లో కుచించుకు పోతోందని, భవిష్య త్తులో వరద ముంపు ఎదురైతే నీటి పారుదల లేక చీరాల ప్రాంతం మునిగి పోవడం ఖాయమని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. కుందేరు డ్రైనేజీ పారుదల లేక చెత్త ఇతర వ్యర్థాలతో, పిచ్చి మొక్కలతో ఎక్కడ నీరు అక్కడ నిల్వ ఉంటూ దుర్వాసన వెదజల్లుతోందని, అధికారులు తక్షణమే కుందేరును ఆధునీకరణ చేయడంతో పాటు మురుగునీరు పారుదలకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో పేరాలలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ చీరాల ప్రాంతంలోని మురుగునీరు అంతా కుందేరులోకి వచ్చి సముద్రంలోకి చేరుతోందని అన్నారు. అయితే కుందేరు అంతా ఆక్రమణలకు గురవుతోందని, ఈ విధంగా ఆక్రమించుకుంటూపోతే రాబోయే రోజుల్లో చీరాల పట్టణం ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి చీరాల మసీదు, చర్చ్ ప్రాంతంలో మోకాలి లోతు నీళ్లు రోడ్డుపై నిలిచాయన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా సక్రమంగా లేకపోవడం ప్రధాన కారణంగా ఉందన్నారు. మురుగునీరు సముద్రంలో కలిసే అవకాశం లేదని, ఇప్పటికైనా అధికారులు కుందేరు విస్తీర్ణాన్ని పరిశీలించి డ్రైనేజీ పారుదల సక్రమంగా జరిగేలా ఆక్రమణలు అడ్డుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ బాపట్ల జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న నాయకులు

ఉప్పునీటితో సిమెంటు రోడ్డు పనులు

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని అనంతవరం ఎస్‌సి కాలనీలో శుక్రవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పని ప్రారంభించారు. మొదట సిమెంటులో మంచినీళ్లు పోసి కొంచెం రోడ్డు నిర్మించారు. తరువాత ట్యాంకు నీళ్లు అయిపోయాయని ఉప్పు నీళ్ళు పోసి నిర్మిస్తున్నారు. కాలనీ వాసులు ఈ విషయాన్ని గమనించి ఉప్పు నీళ్లతో సిమెంటు కలప వద్దు అని అడ్డు చెప్పారు. పేదల కాలనీలలో పనులు చేసే తప్పుడు అధికారులు గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలు పాటించరని కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. పిఆర్ ఎఇ సురేష్‌ను వివరణ కోరగా మంచి నీళ్లు పోసి సిమెంట్ కలపమని చెప్పానని, మంచి నీళ్లు కాక ఉప్పు నీళ్లు అయితే పని ఆపమని చెప్పినట్లు తెలిపాడు. ఉప్పు నీళ్లతో సిమెంటు కలపవద్దు అని చెప్పిన వారిలో ఎస్ వందనం, 5వ వార్డు సభ్యుడు సుభాష్, రాజు, ఎస్ రవి, టి రవి, రత్నం, సుబ్బయ్య తదితరులు ఉన్నారు.



ఉప్పు నీటి బోరుకు అమర్చిన పైపు



ఉప్పు నీళ్లు వాడుతున్నారని చెబుతున్న కాలనీ వాసులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అర్బన్ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సముద్రాల రమేష్

ప్రజాశక్తి-రేపల్లె

వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సముద్రాల రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తిచెందడం కారణంగా వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటువ్యాధులకు కారణమవుతాయని పేర్కొన్నారు. దోమల బారిన పడకుండా దోమతెరలు వాడేలా ప్రజలకు వివరించాలన్నారు. వ్యాధులకు సంబంధించిన పోస్టర్లను ముద్రించి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి ఉపాధ్యాయులు పిల్లలకు వివరించాలన్నారు. సీజనల్ వ్యాధుల గురించి తీర ప్రాంత మండలాల్లో ఎక్కువగా ప్రచారం చేయాలన్నారు. అలాగే 0 నుంచి 18 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి వ్యాధి నివారణ టీకాలు వేయాలన్నారు. మరీ ముఖ్యంగా వ్యక్తిగత శుభ్రతతోనే అన్ని రోగాలనూ అరికట్టవచ్చని అన్నారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు.



ధృవీకరణ పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-భట్టిప్రోలు(వేమూరు)

వేమూరు మండలం చావలి, చదలవాడ గ్రామాలలో శుక్రవారం జగనన్న సురక్ష శిబిరాలు జరిగాయి. ఈ శిబిరాలలో లబ్ధిదారులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యల్లమాటి మోహనరావు, జెడ్పిటిసి గాజుల హేమలత, మండల వైసిపి అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు, నాయకులు గాజుల భాను ప్రకాష్, మోహన్, తహసీల్దార్ ఎంఎల్ శ్రావణ్ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి సిహెచ్ శేఖర్ బాబు, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



మురుగు కాలువను పరిశీలిస్తున్న మంత్రి నాగార్జున

కాలువలు శుభ్రం చేయాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన దృష్ట్యా రైతులకు ఇబ్బంది లేకుండా కాలువలు శుభ్రం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున అధికారులను ఆదేశించారు. భట్టిప్రోలులోని అద్దేపల్లిలో గల కనగాల అప్లియెన్‌ట్ మురుగు కాలువను శుక్రవారం ఆయన పరిశీలించారు. త్వరితగతిన గుర్రపుడెక్కను తొలగించాలని సూచించారు. అనంతరం జగనన్న కాలనీని సందర్శించి సమస్యలు అడుగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, సర్పంచ్ రవికిరణ్మయి, నాయకులు బాలాజీ, చిన్నారి, నాగేశ్వరరావు, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

'సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



సర్టిఫికెట్లు అందజేస్తున్న బూచేపల్లి, టిజెఆర్

ప్రజాశక్తి-చీమకుర్తి

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల పత్రాలను పొందే అవకాశ ముందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చండ్రపాడు లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్ర మంలో ఆమె ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచే పల్లి శివప్రసాదరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడూ ప్రభుత్వ పథకాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మండల వైసిపి కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పోషకాహారం

- 1 నుంచి గర్భిణులకు, చిన్నారులకు అందించాలి
- కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహార పదార్థాలను ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఇంటి వద్దకే అధికారులు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశించారు. మహిళా, శిశు సంక్షేమశాఖ సిడిపిఓలు, సూపర్ వైజర్లతో స్థానిక కలెక్టర్ కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో శు క్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. చిన్నారులలో పోషణ లోపం పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ చెప్పారు. పౌష్టికాహార పదార్థాలు సక్రమంగా అందకపోవడంతోనే చిన్నారుల్లో ఎదుగుదల తక్కువగా ఉందన్నారు. చిన్నారులలో పోషణ లోపాన్ని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. బలవర్ధకమైన ఆహార పదార్థాలు అందిస్తున్నప్పటికీ వయస్సుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు లేకపోవడంపై అధికారులను నిలదీశారు. అద్దంకి మండలంలో 34 మంది చిన్నారులు పోషణలోపానికి గురైతే కేవలం తొమ్మిది మందికి పౌష్టికాహారం ఇవ్వగా 27 మందికి ఎందుకు ఇవ్వలేదని అధికారులను ప్రశ్నించారు. సిడిపిఓలు సూపర్వైజర్లు నుంచి సరైన సమాధానం రాకపోవడంతో షోకాజ్ నోటీస్ జారీ చేయాలని పిడిని ఆదేశించారు. చిన్నగంజాం మండలంలో 31 మంది బాలలకు గానూ కేవలం 20 మందికి సంపూర్ణ పోషణ ఇవ్వగా 66 శాతం లక్ష్యాలు చేరుకోవడంపై అధికారులను నిలదీశారు. బాపట్ల మండలంలో 21 మందిలో ఏడుగురికి అందలేకపోవడం, పర్చూరులో 64 శాతం నమోదు కావడంపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులందరికీ ఆధార్ కార్డులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియ 15 మండలాలలో తక్కువగా ఉండటంపై ప్రాజెక్టుల వారీగా ఆయన సమీక్షించారు. సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, సిడిపిఓలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

లోకేష్ పర్యటనను జయప్రదం చేయండి

దామచర్ల సత్య



మాట్లాడుతున్న దామచర్ల సత్య

ప్రజాశక్తి-జరుగుమల్లి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కోరారు. మండలంలోని అన్ని గ్రామాలను ఆయన శుక్రవారం సుడిగాలి పర్యటన చేసి ప్రతి గ్రామంలోనూ పార్టీ నాయకులను కోరారు. మండలంలోని పాలేటిపాడు, తూమాడు, కామేపల్లి, చతుకుపాడు, రెడ్డిపాలెం, పైడిపాడు, రామచంద్రాపురం, నర్సింగోలు, చిరికూరపాడు, దావగూడూరు, చింతలపాలెం, జరుగుమల్లి, వావిలేటిపాడు, కె.బిట్రగుంట గ్రామాలలో ఆయన సుడిగాలి పర్యటన చేసి, నాయకులను, కార్యకర్తలను కలిసి లోకేష్ పాదయాత్ర జయప్రదం చేయాలని వారిని కోరారు. వీరి వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎనిమిరెడ్డి రమేష్‌రెడ్డి, పాతూరి కోటేశ్వరరావు, మక్కెన శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ కొండపి నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన పూర్ణచంద్రరావు, చదలవాడ బ్రహ్మేంద్రం, దగ్గుమాటి సుబ్బారెడ్డి, నరాల సోమయ్య, వట్టిగుంట శివాజి పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమంపై రాజీపడం

- ఈఎస్ఐ కార్డులు అందజేస్తాం
- జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్ నాయక్



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ భగవాన్‌నాయక్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిజిహెచ్‌లో కార్మికుల సంక్షేమం విష యంలో రాజీపడేది లేదని, కార్మిక చట్టాల ప్రకా రం వారికి రావాల్సిన అన్ని సదుపాయాలూ అందేలా చూస్తామని జిజిహెచ్ సూపరింటె డెంట్ డాక్టర్ ఎం.భగవాన్‌నాయక్ తెలిపారు. దళిత కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు జిజిహెచ్‌లో ఏజెల్ సెక్యూరిటీ పరిధిలో పని చేస్తున్న కార్మికులతో కలిసి శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కార్మికుల, సంఘాల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని సమావేశం నిర్వహించారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు నీలం నాగేంద్రరావు దళిత నాయకులు కొమ్ము సుజన్, అంజయ్య, కార్మిక సంఘ నాయకులు ఎన్‌డి సర్దార్, పివిఆర్ చౌదరి పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. ఏజెల్ యాజమాన్యం కార్మిక చట్టాలను అమలు చెయ్యడం లేదని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయటం లేదని సంఘాల నాయకులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పలువురి నుంచి డాక్టర్ భగవాన్ నాయక్ వివరాలు అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఈ మేరకు ఏజెల్‌లో పని చేసే వారికి కార్మిక చట్టాలు వర్తిస్తాయని, ఈ విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఒకటో తేదీ లోపు పారిశుధ్య, సెక్యూరిటీ ఈఎస్ఐ కార్డులు అందచేయాలని, 15 రోజుల షిఫ్ట్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. జీతాల విషయంలో సమయానికి జీతాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. కార్మికుల శ్రమను గుర్తించి వారికి గౌరవం ఇచ్చి పని చేయించుకోవాల్సిన బాధ్యత ఏజెల్ సంస్థపై ఉందని ప్రతినిధి సాయిని సూపరింటెండెంట్ ఆదేశించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళా కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సానుకూల నిర్ణయాలు తీసుకుంటామన్నారు. సమస్యలను డాక్టర్ల దృష్టికి తీసుకురావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆర్ఎంఒ డాక్టర్ చైతన్యవర్మ, డిప్యూటీ ఆర్ఎంఒలు డాక్టర్ అనీల్, డాక్టర్ మాధురి, డాక్టర్ జయశ్రీ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల అక్రమ విక్రయం

- కాంట్రాక్టర్‌కు కాసుల వర్షం
- రైతుల పేరుతో అక్రమ సంపాదన
- విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న రైతులు
- పట్టించుకోని విద్యుత్ శాఖాధికారులు



కొత్త స్తంభాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలో ఓ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అక్రమాలకు అలవాటు పడ్డారు. రైతులను ఆసరాగా చేసుకొని వచ్చిన కాడికి దోచుకుంటున్నాడు. రెండు నెలల కిందట జమ్మిదోర్నాల గ్రామంలో భారీ గాలివాన వచ్చింది. దీంతో ఆ గ్రామ పొలాల్లో 38 విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. ఐదు ట్రాన్స్‌ఫార్మర్లు కింద పడి మరమ్మతులకు గురయ్యాయి. వాటిని నేటికీ పునరుద్ధరించలేదు. అయితే 38 విద్యుత్ స్తంభాల స్థానంలో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అధికారులను మభ్య పెట్టి 120 స్తంభాలను తెచ్చుకున్నాడు. వాటిలో 35 స్తంభాలను పడిపోయిన వాటి స్థానంలో ఏర్పాటు చేశారు. మిగిలిన స్తంభాలను బహిరంగంగానే పెద్ద విద్యుత్ స్తంభం రూ.3500, చిన్నది రూ. 2500లు చొప్పున విక్రయిస్తూ అక్రమ సంపాదనకు ఒడి కట్టాడు. స్తంభాలు విరిగి కింద పడిన వాటి స్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్తంభాలకు నేటి వరకు కండక్టరు వైరు బిగించలేదు. పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో తిరిగి కొత్త వాటిని ఏర్పాటు చేయనులేదు. దీంతో రెండు నెలలుగా విద్యుత్ సౌకర్యం లేక రైతులు తమ పంటలు సాగు చేయలేక అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. తన పొలంలో విరిగి పడిన స్తంభాల స్థానంలో నేటికీ స్తంభాలు ఏర్పాటు చేయలేదని దేవ వెంకట నారాయణ తెలిపారు. నాగేశ్వరరావు, చిన్న గాలెయ్య, నరసయ్యలు మాట్లాడుతూ తమ పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్లు రెండు నెలల క్రితం కురిసిన గాలి వానకు పడిపోయాయని, ఇప్పటి వరకు వాటి స్థానంలో తిరిగి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను బిగించలేదని వాపోయారు. ఒక్కో రైతు నుంచి విద్యుత్ లైన్లు బిగిస్తామని రూ. 20 వేలు నుంచి రూ. 30 వేలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని రూ. 50 వేలు దాకా రైతుల నుంచి ముక్కు పిండి ఈ కాంట్రాక్టర్ వసూలు చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రైతుల పేరుతో దగా చేస్తూ విద్యుత్ స్తంభాలు అక్రమంగా అమ్ముకుంటున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని జమ్మిదోర్నాల రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మార్కాపురం విద్యుత్ డీఈఈ నాగేశ్వరరావును వివరణ కోరగా స్పెషల్ ఏడీఈని నియమించి విచారణ జరుపుతామని తెలిపారు. అవకతవకలు జరిగినట్లు తెలితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అక్రమాల విషయం ప్రజాశక్తి దృష్టికి రావడంతో గత రెండు రోజులు నుంచి పనులను మొదలు పెట్టడం విశేషం.



పాతిన కొత్త స్తంభాలు

బివి సుబ్బయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పేర్నమిట్టలోని బివి సుబ్బయ్య హైస్కూలు వ్యవస్థాపకులు, కీర్తిశేషులు బివి సుబ్బయ్యకు ఉపాధ్యాయులు ఘన నివాళులర్పించారు. బివి సుబ్బయ్య 14వ వర్ధంతి సభ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల, సెక్రటరీ, కరస్పాండెంట్ బి.కోటిలింగం మాట్లాడుతూ బివి సుబ్బయ్య మాస్టారు సమాజ శ్రేయస్సే, వ్యక్తి శ్రేయస్సు అనే భావనతో ఈ విద్యాలయాన్ని స్థాపించి జీవితాంతం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేశారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎప్పటికీ నడుచుకుంటామని తెలియజేశారు. పాఠశాల ముఖ్య సలహాదారు సందిరెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుబ్బయ్య మాస్టార్ తన జీవితాన్ని విద్యారంగానికి అంకితం చేశాడని కొనియాడారు. సభలో ప్రధానోపాధ్యాయుడు వై.వేణుగోపాలరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్థానిక 16వ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో రూ.45లక్షలు నిధులతో నూతనంగా నిర్మించనున్న డ్రెయిన్లకు నగర మేయర్ గంగాడ సుజాత శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీరామ నాగభూషణం, పలువురు వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



కనిగిరిలో పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న టిడిపి నేతలు

లోకేష్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జిల్లాకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను కనిగిరిలో టిడిపి ఎమ్మెల్యే, నేతలు శుక్ర వారం పరిశీలించారు.

- ప్రజాశక్తి, కనిగిరి